నేడు డయల్ యువర్ డీఎం

నాగోలు: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం బండ్లగూడ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ వెంకటేశం గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్యలో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ప్రయాణికుల ఇబ్బందులు ఇతర అంశాలు, సలహాలు, సూచనల కోసం 9959224058 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో..

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపో నుంచి రాకపోకలు సాగించే సర్వీసులకు సంబంధించి ప్రయాణికుల నుంచి సలహాలు, సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్యలో డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ టి. సమత తెలిపారు. సమస్యలు సూచనల కోసం 9959226137 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.15, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.08, క్యారెట్ రూ.19, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.17, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.18, అరటి కాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.35, మునగ రూ.23, కందగడ్డ రూ.85, బీట్‌రూట్ రూ.17, కీర రూ.23, బీన్స్ రూ.65, క్యాప్సికమ్ రూ.38. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

అభివృద్ధి పనుల పరిశీలన

నాగోలు/మన్సూరాబాద్: అభివృద్ధి పనులు నాణ్యత లోపాలు లేకుండా చూడాలని, మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం ఆయన హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్లలో పర్యటిస్తూ వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు డీఈలు కనకయ్య, దామోదర్ రావు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి

నాగోలు: నాగోలు డివిజన్ పరిధి మమతానగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి(మరకత లింగం) ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరకత లింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పూజల్లో రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాగోలు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పంగా శ్రీకాంత్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద, సేవా సంస్థలు ముందుకు రావాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సంపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కోదండరాంనగర్ కాలనీలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కార్పొరేటర్ ప్రారంభించారు. తాగునీటితో పాటు మజ్జిగ పంపిణీ చేయటంతో నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ, మహేశ్వరిగౌడ్, శ్రవణ్‌గౌడ్, సందీప్, టింకు గిరీష్, జీవన్, నాని, సంతోష్ పాల్గొన్నారు.

ఈస్టర్ సైన్‌రైజ్ హిల్ టాప్ సర్వీస్‌కు తరలిరావాలి



సాల్మన్‌రాజ్

మలక్‌పేట: మలక్‌పేట క్రిస్టియన్ అసోసియేషన్, మలక్‌పేట క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 48వ ఈస్టర్ సైన్‌రైజ్ హిల్‌టాప్ సర్వీస్ నిర్వహిస్తున్నట్లు కమిటీ జనరల్ సెక్రటరీ సాల్మన్‌రాజ్ తెలిపారు. ఈ నెల 20న ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా అక్బర్ బాగ్ ముంతాజ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఉదయం 4.30 గంటలకు ప్రతేక ఆరాధనలు జరుగుతాయన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్ రవికుమార్ సింగింగ్ యునైటెడ్ క్వాయర్ టీమ్ వారి పాటలు, కీర్తనలు, యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానంపై సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.



పిచ్చిమొక్కలతో ఇలా..



కూలేందుకు సిద్ధంగా ఉన్న గదులు

శిథిలం.. ఆడిటోరియం

వనస్థలిపురం: వనస్థలిపురం నడిబొడ్డులో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం గతంలో హుడా (ప్రస్తుతం హెచ్‌ఎండీఏ) నిర్మించిన ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ప్రస్తుతంశిథిలావస్థకు చేరుకుంది. ఆడిటోరియం వేదిక కళావిహీనంగా మారి, ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు, చెత్త, చెదారంతో నిండిపోయింది. అటు హెచ్‌ఎండీఏ, ఇటు ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఉనికిని కోల్పోతోంది.



శిథిలావస్థలో ఎయిర్ ఆడిటోరియం వేదిక

1998లో నిర్మాణం..

వనస్థలిపురంలో స్థానికుల అవసరాల కోసం హుడా ఆధ్వర్యంలో 1998లో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నిర్మించారు. అప్పట్లో సాంస్కృతిక ప్రదర్శనలు, పాఠశాలల వార్షికోత్సవాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేవారు. కాలక్రమేణా నిర్వహణ లోపంతో ఆడిటోరియం పూర్తిగా అధ్వానంగా తయారైంది. ఆడిటోరియం వేదిక పగుళ్లతో, ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు, చెత్త చెదారంతో అందవిహీనంగా మారింది. ఆడిటోరియంకు అనుబంధంగా ఉన్న గదులు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే.. ఆడిటోరియంను బాగుచేయించాల్సిన హెచ్‌ఎండీఏ అధికారులు ఆ విషయం పక్కనపెట్టి ఆడిటోరియంలోని ఖాళీ స్థలాన్ని వ్యాపార సంస్థలకు రోజుకు రూ.3 వేల చొప్పున అద్దెకిస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ట్రంక్‌లైన్ పనులు పూర్తి చేయిస్తా



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ట్రంక్ లైన్ పనులను పూర్తిచేసి కాలనీవాసులకు వరదనీటి సమస్య నుంచి విముక్తి కల్పిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని స్వాతి గార్డెన్స్ వద్ద నిలిచిన ట్రంక్‌లైన్ పనులను పునఃప్రారంభించి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ట్రంక్‌లైన్ ప్రైవేటు స్థలంలో నుంచి వెళ్లాల్సి వస్తున్నందున గతంలోనే స్థల యజమానులతో చర్చించి వారిని ఒప్పించడం జరిగిందన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు ప్రవేశించి స్థల యజమానులను భయభ్రాంతులకు గురిచేసి స్థలాన్ని ఇవ్వకుండా అడ్డుకోవడంతో మళ్లీ స్థల యజమానులతో మాట్లాడి వారికి భరోసా కల్పించి స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకరింపజేయడంతో పనులు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ట్రంక్‌లైన్ ఏర్పాటుతో సుమారు 10 కాలనీల డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, చంద్రారెడ్డి, నర్సింగ్‌గౌడ్, అనిల్‌కుమార్, జలమండలి అధికారులు రాజు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

నాగోలు: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధ్యాపకులు ఉత్తమ బోధన అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గతంలో విద్యార్థుల సౌకర్యార్థం అదనపు గదులు నిర్మించడం జరిగిందని రాబోయే రోజుల్లో పాఠశాలకు నా వంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, యువ నాయకులు (కాలేజ్ కమిటీ చైర్మన్) చంద్రశేఖర్ ఆజాద్, కన్నగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



పద్మానగర్‌కాలనీలో పాదయాత్ర చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని న్యూపద్మానగర్ కాలనీలో చేపట్టిన వరదనీటి కాలువ పనులను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలనీలలో అభివృద్ధి పనులు జరిగే సమయంలో స్థానికులకు తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, రహదారి తవ్వకాలతో కొంతమేర అసౌకర్యం కలుగుతుందని కాలనీవాసులు సంయమనం పాటించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటకిషన్‌రావు, భూపాలరెడ్డి, మోహన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి కోరారు. ఇటీవల సింగరేణి కాలనీలో ఇల్లు దగ్ధమై గృహోపకరణాలు, నిత్యావసరాలు, కాలిపోయాయి. గురువారం బాధిత కుటుంబాన్ని కార్పొరేటర్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



మన్సూరాబాద్: పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి అన్నారు. సంఘం ఎల్‌బీనగర్ సర్కిల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మన్సూరాబాద్‌లోని స్పందన పాలాది పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. సంఘం బలంగా ఉన్నప్పుడు రాజకీయంగా ఎదుగుతామన్నారు. కుల సంఘం రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎల్‌బీనగర్ నుంచి కనీసం రెండు కార్పొరేటర్ స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. అధ్యక్షుడు పున్న గణేష్ మాట్లాడుతూ.. గత 22 ఏళ్లుగా పద్మశాలీ సమాజం ఐక్యతకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీతా ఆంజనేయులు, అంజయ్య, కర్నాటి ధనంజయ, కర్నాటి వెంకటేశం, కోమటి సత్యనారాయణ, చిప్ప ప్రభాకర్, పున్న శ్రీశైలం, నరేందర్, తలాటి రమేష్, మాచర్ల రాంచందర్, గడ్డం లక్ష్మీనారాయణ, రాపోలు సుధాకర్, జెల్ల జగన్నాథం, సూర్యకాంతం, వేముల రాము, చెరిపల్లి వర్ధలీల, చిక్కా భారతమ్మ, పూర్ణిమ, రమాదేవి, సంతోషి పాల్గొన్నారు.

నర్సును తొలగించాడని వైద్యుడిపై దాడి

సైదాబాద్: నర్సును విధుల నుంచి తొలగించాడని పలువురు యువకులు క్లినిక్ వైద్యుడిపై దాడి చేశారు. బాధితుడు డాక్టర్ కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం... ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో కిరణ్‌కుమార్ హుమా క్లినిక్ నిర్వహిస్తున్నాడు. క్లినిక్‌లో పనిచేసే నర్సు ప్రవర్తన నచ్చక పోవటంతో పలుసార్లు మందలించాడు. అయినా ఆమె తీరు మార్చుకోకపోవడంతో కొన్ని రోజుల క్రితం ఆమెను విధుల నుంచి తొలగించాడు. ఆమెకు మద్దతుగా వచ్చిన కొందరు యువకులు క్లినిక్‌లో ఉన్న డాక్టర్ కిరణ్‌కుమార్‌పై దాడిచేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ధర్నాకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



దిల్‌సుఖ్‌నగర్: నరేంద్రమోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుంచి కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేప భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

చాదర్‌ఘాట్: వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పాతబస్తీ నుంచి భారీగా తరలి రావాలని ఆ పార్టీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆజంఅలీ పిలుపునిచ్చారు. ఇప్పటికే డివిజన్, నియోజకవర్గం ఇన్‌చార్జిలతో సమావేశాలు నిర్వహించామని పాతబస్తీ నుంచి దాదాపు లక్ష మంది తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఆసుపత్రిలో అవగాహన కల్పిస్తున్న అంజిరెడ్డి

మలక్‌పేట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం మలక్‌పేట ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రెసిడెన్సియల్, ఇళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెట్రోల్ పంపులు, హస్పిటల్స్, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు ఫైర్ ఆఫీసర్ అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రులు, పాఠశాలలో, షాపింగ్ మాల్స్‌లో ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు సరైన ప్రణాళిక అందరికి తెలిసేలా తగు ప్రదేశాలలో ఉంచాలన్నారు. ప్రమాదం జరిగితే వెంటనే 101 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

త్వరలో మురుగు సమస్యకు పరిష్కారం



జక్కిడినగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం: డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో పలు కాలనీలకు మురుగు సమస్య తప్పనుందని బీఎన్ రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెతో కలిసి బృందావన్ మెడోస్, శ్రీనివాసకాలనీ, జక్కిడినగర్ కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. జక్కిడినగర్ కాలనీ నుంచి బృందావన్ మెడోస్, శ్రీనివాస కాలనీ మీదుగా బ్యాంక్ కాలనీలోని శ్రీ వైష్ణవి మెడికల్ షాపు వరకు భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మించనున్నట్లు తెలిపారు. డ్రైనేజీ పనుల పరిశీలన కోసం జలమండలి సీజీఎం శనివారం ఇక్కడికి వస్తారని, సోమవారం నుంచి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శశికాంత్, చిత్తరంజన్, యాదిరెడ్డి, నందకిశోర్,అశోక్‌రెడ్డి, జగన్మోహనచారి, శర్మ పాల్గొన్నారు.

రూ. 35 కోట్లతో ఉపకరణాల కొనుగోలు

చాదర్‌ఘాట్: రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉపకరణాల కొనుగోలుకు సహకార సంస్థకు ప్రభుత్వం రూ. 35 కోట్లు కేటాయించినట్లు వికలాంగుల సహకార సంస్థ అధికారులు తెలిపారు. ఈ టెండర్లలో మొటరైజ్‌డ్ వాహనాలు 2000, బ్యాటరీ వాహనాలు 5000, ల్యాప్‌టాప్స్ 1000, ఎలక్ట్రికల్ బ్యాటరీ వాహనాలు 50, వ్యాపార వాహనాలు 600 ఈ ఉపకరణాలకు టెండర్లు పూర్తయినట్లు తెలిపారు. కొనుగోలు అనంతరం రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అర్హులను జిల్లా స్థాయిలో కమిటీ ద్వారా ఎంపిక చేస్తారని ఈ ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు రెండు నెలల సమయం పడుతుందన్నారు.

నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో ప్రతిభ



విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ రిజ్వానా బేగం

మలక్‌పేట: ఆసక్తి ఉన్న సబ్జెక్టులలో విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే మరింతా రాణిస్తారని శ్రీచైతన్య స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం సతీష్ అన్నారు. మూసారంబాగ్ బ్రాంచీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్(ఐఎన్‌టీఎస్‌ఓ)లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో సెకండ్ లేవల్ పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. 9వ తరగతి చదువుతున్న రోణిత్‌రెడ్డి మ్యాథమెటిక్స్ విభాగంలో మొదటి బహుమతి సాధించాలరన్నారు. ఈ క్యాక్రమంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రిజ్వానా బేగం, ఇన్‌చార్జులు శ్రీనివాస్, వరలక్ష్మి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ రెడ్డి, కార్తిక్

రంగారెడ్డి కోర్టులు: జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం గురువారం ప్రమాణస్వీకారం చేసింది. జిల్లా కోర్టులో గత శుక్రవారం వరద లక్షణ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో న్యాయవాదుల సంఘ కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేరి ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాసెట్టి కార్తిక్, ఉపాధ్యక్షుడిగా కొమ్మూరి గాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శిగా జక్కుల వెంకటయ్య, కోశాధికారిగా ప్రశాంత్, సంస్కృతిక కార్యదర్శిగా అంతటి స్వామి, సభ్యులుగా జ్యోతి, భాగ్య, సునిత, సుకేందర్ రెడ్డి, రాజశేఖర్, చంద్రశేఖర్, మల్లేశ్ ప్రమాణ స్వీకారం చేశారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా..



బద్దం సుఖేందర్ రెడ్డి

మలక్‌పేట: రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మూసారంబాగ్‌కు చెందిన అడ్వకేట్ బద్దం సుఖేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.

సన్న బియ్యంతో పేదలంతా సంతృప్తి



సన్నబియ్యంతో భోజనం చేస్తున్న సుజాతానాయక్

హస్తినాపురం: సన్నబియ్యం పథకంలో రాష్ట్రంలోని పేదలంతా సంతోషంగా ఉన్నారని, కేవలం ప్రతిపక్ష పార్టీలకు పేదలు సంతోషంగా ఉండటం మింగుడు పడటం లేదని హస్తినాపురం కార్పొరేటర్ సుజాతానాయక్ విమర్శించారు. డివిజన్ పరిధి భూపేష్‌గుప్తానగర్‌కు చెందిన లలిత కుటుంబం ఆహ్వానం మేరకు గురువారం కార్పొరేటర్ వారి ఇంటికి వెళ్లి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద ప్రజలంతా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాజుగౌడ్, మమత, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

మహేశ్వరం: అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఆందోళన చెందకుండా, అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి నాగార్జున సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రూమా ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం, గోదాం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయని, వాటిని నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్ టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహేశ్వరం రూమా ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రఘుపతి, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ పథకాలను ప్రజలకు వివరించాలి

హస్తినాపురం: పదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్రమోదీ ఆర్థిక పరంగా 11వ స్థానంలో ఉన్న దేశాన్ని 3వ స్థానానికి తీసుకొచ్చారని, కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన గావ్‌చలో బస్తీ చలో కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డినగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి నందనవనంలోని మూడు దేవాలయాల్లో స్వచ్ఛ భారత్ , అంగన్‌వాడీ స్కూల్, రేషన్ షాపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, నరేష్‌యాదవ్, రాజుగౌడ్, సోమిరెడ్డి, శశిధర్‌రెడ్డి, మనీల్‌నాయక్, లాల్‌నాయక్, బుగ్గ రాములు, రాజవర్ధన్‌రెడ్డి, జీవన్ రెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్‌గౌడ్, బాలరాజు, రాఘవేందర్‌యాదవ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు